జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఆదిలాబాద్
మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్
మంగళవారం | 21 | జనవరి | 2025 ◆ పేజీలు : 7



## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ అర్బన్ జనవరి 20 (ప్రజాజ్యోతి )



నూతన ప్రభుత్వ పథకాల అమలుకై రేపటి నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, నూతన ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు ), రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం రేపటి నుంచి ఈ నెల 24 వ తేదీ వరకు గ్రామ, వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేలా గ్రామ సభల నిర్వహణకు ప్రత్యేకాధికారులను నియమించి, అన్ని ఏర్పాట్లను మిగతా 2 లో...

## నైని బ్లాక్ నుంచి
# బొగ్గు ఉత్పత్తి చేస్తాం ...

**గత సంవత్సరం జూలై 24న జరిగిన చర్చలు ఫలించాయి**

**ఒరిస్సా సీఎం మోహన్ చరణ్ మాంజితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



రామకృష్ణాపూర్, జనవరి 20 (ప్రజాజ్యోతి ):

నైని బొగ్గు గనుల ద్వారా ఈ సంవత్సరం మార్చి నుంచి బొగ్గు ఉత్పత్తి చేస్తామని డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఒరిస్సా రాష్ట్రంలోని కోణార్క్ లో జరుగుతున్న మూడవ జాతీయ మైనింగ్ మంత్రుల సదస్సు సందర్భంగా ఒరిస్సా రాష్ట్ర సీఎం మోహన్ చరణ్ మాంజీ తో డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సందర్భంగా ఓ లేఖను ఆయనకు అందజేశారు. ఒరిస్సా రాష్ట్రంలోని అంగూల్ జిల్లాలో నైని బొగ్గు గనిని స్థాపించేందుకు ఒడిస్సా సీఎం కార్యాలయం నుంచి అద్భుతమైన మద్దతు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన ప్రగాఢ కృతజ్ఞత తెలియజేస్తున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లేఖలో పేర్కొన్నారు. గత సంవత్సరం జూలై 24న మీతో జరిగిన సమావేశాన్ని మిగతా 2 లో...



## నేటి నుండి గ్రామ సభలు ప్రారంభం

**గ్రామసభలు పకడ్బందీగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**టెలి కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు పలు సూచనలు, సలహాలు**

ఆదిలాబాద్ బ్యూరో జనవరి 20, (ప్రజా జ్యోతి )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించ నున్న సంక్షేమ పథకాలకు నేటి నుండి శ్రీకారం చుట్టనున్నారు. నాలుగు పథకాల అమలుకు నేటి నుండి గ్రామ సభలలో ని ర్ణయం తీసుకోనున్నారు. మం గళవారం నుంచి గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎం పిక చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా నాలుగు పథకాల అ మలు పై నేటి నుండి నాలుగు రోజుల పాటు మిగతా 2 లో...

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి..

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో జనవరి 20, (ప్రజాజ్యోతి )



గణతంత్ర దినోత్సవ వేడుకల కు పకడ్బందీ ఏర్పాట్లు చేయా లని జిల్లా కలెక్టర్ రాజర్షి షా జి ల్లా అధికారులను ఆదేశించా రు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన రిపబ్లిక్ డే వేడుకలకు సంబంధించి సమావేశం లో మాట్లాడుతూ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో అన్ని ఏర్పాట్లు చే యాలని ఆన్నారు. స్టేజి ఏర్పా ట్లుతో పాటు విద్యా శాఖ ద్వా రా కల్చరల్ ప్రోగ్రామ్స్ నిరంతర విద్యుత్ తో పాటు త్రాగునీరు, సౌండ్ ప్రూఫ్ జనరేటర్ ను మిగతా 2 లో...

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### – మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్ కలెక్టరేట్, జనవరి 20 (ప్రజాజ్యోతి ):



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం కృష్ణకాలనీకి చెందిన దొంతుల మొండయ్య తాను రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, మంజూరు మిగతా 2 లో...

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి...)

పూర్తిచేశామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మొదటి విడతగా ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని తెలిపారు. పథకాల అమలు పై ప్రజలకు ఎటువంటి సందేహాలు ఉన్న గ్రామ సభల్లో అధికారులు నివృత్తి చేస్తారని తెలిపారు. గ్రామ, వార్డు సభలలో వివిధ పథకాలకు దరఖాస్తులను స్వీకరించడంతోపాటు ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటామన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందిచేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి..

(మొదటి పేజీ తరువాయి...)


అం దుబాటులో ఉంచాలని, బారికే టింగ్ పటిష్టంగా చేపట్టాలని, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్స్ వద్ద వచ్చే అతిధులు, ప్రజలు ఇబ్బందు లు పడకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పిల్లల సంస్కృతిక ప్రదర్శనలు, పోలీస్ గౌరవందనం సమయాపాలన ఉండాల ని సూచించారు. అదేవిదంగా అంబులెన్సు, అగ్నిమాపాక సిబ్బంది అందుబాటులో ఉం డాలని, గట్టి పోలీస్ బందో బ స్తు ఏర్పాటు చేయాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో అదన పు కలెక్టర్ శ్యామలా దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్, ట్రె యిని కలెక్టర్ అభిగ్యాన్, డీఎ స్పీ జీవన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి గ్రామ సభలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించ ను న్న గ్రామ సభలపై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా దిశా నిర్దేశం చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో ఐటీడీఏ ప్రా జెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలా దే వి, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్, జడ్పీ సీఈఓ జితేందర్, జిల్లాలోని ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధి కారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయ నున్న నాలుగు సంక్షేమ పథకా ల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) పై నేటి నుండి (ఈనెల21 నుండి) 24 వరకు గ్రామ సభలను పక డ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ సభలను షె డ్యుల్ ప్రకారం ఉదయం 9.00 గంటలకు మధ్యహ్నం 2.00 గంటలకు ఖచ్చితంగా సమయ పాలన పాటిస్తూ నిర్వహించా లని, ఎక్కడ కూడా నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులంద రూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రి యను సజావుగా నిర్వహించా లని పేర్కొన్నారు. అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. గ్రామ సభలలో ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాల యాల నోటీసు బోర్డులో అర్హు ల జాబితాను ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదుల పై రిజిస్టర్ లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, గ్రామ సభలలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాల ని, గ్రామ సభలకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, టామ్ టామ్ చేయించాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో లబ్దిదారుల జాబితాను గ్రామ సభల్లో చది వి వినిపించాలని, అభ్యంతరా లుంటే దరఖాస్తులు స్వీకరించా లన్నారు. ఎలాంటి అపోహలు తలెత్తకుండా ప్రజలకు స్పష్టంగా వివరించాలని, ఈ మొత్తం సంక్షేమ పథకాల రోజు వారీ ప్ర క్రియను మండల ప్రత్యేక అధి కారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహ రిం చాలని సూచించారు. గ్రామ స భల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్ర పరచాలని సూచించారు.

## గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర తేదీల ఖరారు



**రామకృష్ణాపూర్, జనవరి 20 (ప్రజాజ్యోతి):** గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని ఆదివాసి సేవా సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం ఆదివాసి నాయక్ పోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పెద్ది భార్గవ్ ఆధ్వర్యంలో మాఘశుద్ధ పౌర్ణమి (దేవుళ్ళ పున్నమి) వేళలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధారి ఖిల్లా ఆలయ కమిటీ సభ్యులు, ఆదివాసీ నాయక్ పోడ్ సేవా సంఘం నాయకులు, ఆదివాసీ నాయక్ పోడ్ సాంస్కృతి కళాభివృద్ధి స్వచ్ఛంద సేవ సంఘం నాయకులు, ఆదివాసి నాయకుడు హక్కుల పరిరక్షణ కమిటీ, తుడుం దెబ్బ, కుల సంఘ నాయకులు, కుల బాంధవులు పాల్గొన్నారు.

# నార్నూర్ ఐచర్ ప్రమాదం డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా జరిగింది

**డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన డ్రైవర్**

**నార్నూర్ ప్రమాద ఘటనపై ఉట్నూర్ ఎఎస్పి కాజల్ ఐపీఎస్ వివరణ**

**డ్రైవర్ పై కేసు నమోదు, విచారణ కొనసాగుతుంది**

**ఇప్పటివరకు ఇద్దరు మృతి, 35 మందికి రిమ్స్ ఆసుపత్రి లో చికిత్స**



**ఉట్నూర్ ఏఎస్పి కాజల్ ఐపీఎస్**

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 20, (ప్రజాజ్యోతి)**

జంగుభాయి జాతరకు వెళ్లి తిరిగి వస్తుండగా నార్నూర్ ఘాట్ లో ఐచర్ బోల్తా ఘటన డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే జరిగిందని ఉట్నూర్ ఎఎస్పి కా జల్ ఐపీఎస్ తెలిపారు. గుడి హత్నూరు మండలం సూర్య గూడకు సంబంధించిన ఆది వాసీ గిరిజనులు 50 మంది ఐచర్ వాహనంలో నార్నూర్ మండలంలోని కప్లే దేవస్థానంకు ఇంటి దేవతల స్నానాల ని మిత్తం బయలుదేరడం జరిగిం ది. ఈ కార్యక్రమం ముగించు కొని తిరిగి వస్తున్న క్రమంలో సాయంత్రం 4:30 గంటల సమయంలో నార్నూర్ మండలం లోని మాలేపూర్ గ్రామ శివారు లో ఘాట్ సెక్షన్ వద్ద మూలమ లుపు తిరుగుచుండగా ఐచర్ బోల్తా పడింది. ఈ ఘటనలో ఐచర్ డ్రైవర్ కనక శ్రీరామ్ (వ యస్సు 26) సంవత్సరాలు, పూనగూడ తోషం గ్రామం, గు డిహత్నూర్ మండలం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నిర్లక్ష్యంగా నడిపి ప్రమాదానికి కారణమయ్యాడని ఉట్నూర్ ఎఎస్పి కాజల్ ఐపీఎస్ ఒక ప్రకటన ద్వారా తెలియ జేశా రు. ఈ ప్రమాదంలో దాదాపు 37 మంది ఆదివాసీలు గాయ పడగా అందులో ఇప్పటివరకు ఇద్దరు మృతి చెందడం జరిగిం దని తెలిపారు. వారి వివరాలు కుమ్ర మాల్కు s/o కేశవరావు, సూర్యగుడ, గుడిహత్నూర్ మండలం. తుడసం నాగుబా యి/ మారు, సూర్యగుడ గుడి హత్నూ,ర్ మండలం,ఈ ప్రమాదానికి కారణమైన డ్రైవర్ పై క్రైమ్ నెంబర్ 7/25, u/sec106(1),125(a)బిఎన్ఎస్ఎస్ తో నార్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. తదుపరి విచారణ కొనసాగుతుందని, ప్రమాదానికి కారణమైన డ్రైవ ర్ ను అరెస్టు చేయడం జరిగిం దని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన మిగిలిన వారు రిమ్స్ ఆదిలాబాద్ ప్రభుత్వ ఆసుప త్రి లో చికిత్స పొందుతున్నార ని తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి...)

చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమరి పట్టణం 3వ జోన్ పాలచెట్టు ఏరియాకు చెందిన బొంకూరి మల్లిక తన కుటుంబం 20 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నామని, రెండు పడకల ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన కె. లక్ష్మణ్, ఇతరులు తమ దరఖాస్తులో బెల్లంపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న 24 చెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా తొలగించడం జరిగిందని, ఈ విషయంపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన అఖిలపక్ష నాయకులు తమ దరఖాస్తులో ప్రభుత్వం నూతనంగా మండలాలు ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా చంద్రవెల్లి గ్రామపంచాయతీని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని కోరారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కాలనీకి చెందిన పోలు మౌనిక తనకు నూతన రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం రేచిని గ్రామపంచాయతీ ప్రజలు తమ గ్రామంలో 5 వేల జనాభా ఉందని, ప్రజల సౌకర్యార్థం నూతన మీ –సేవ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం రసూల్ పల్లికి చెందిన కుమ్మరి ప్రశాంత్ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చేపట్టిన భూ సేకరణలో తన భూమి, ఇల్లుతో సహా ఉన్నప్పటికీ వ్యవసాయ భూమిగా పరిగణించి తక్కువ నష్టపరిహారం లెక్కించారని, ఇంటి నివాస స్థలంగా పరిగణించి పరిహారం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం పల్లంగూడ గ్రామానికి చెందిన అల్లంల స్వామి తమ కుటుంబానికి చెందిన భూమికి సంబంధించి కోర్టులో కేసు కొనసాగుతుందని, ఇట్టి భూమికి రైతు భరోసా పథకం వర్తింపచేయవద్దని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం కన్నాలబస్తీకి చెందిన బైరి కిరణ్ కుమార్ తాను కొనుగోలు చేసిన ఇంటిలో వేరొకరు తమ సామాగ్రిని ఉంచి తన ఇంటి స్థలాన్ని ఆక్రమించుకున్నారని, ఇట్టి స్థలానికి వారికి పట్టా మంజూరు ప్రక్రియ నిలిపివేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన ఈ. సుమలత తాను ఇద్దరు పిల్లలతో ఒంటరిగా జీవిస్తున్నానని, నిరుపేద అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం రేచిని గ్రామ పంచాయతీకి చెందిన నాగుల అంజయ్య తాను పంట సాగులో అన్ని ప్రమాణాలను పూర్తిగా పాటించానని, తనకు పంటల మినహాయింపు వర్తింపచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరిగతిన పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరు పేద కుటుంబానికి చేయూత





**బెల్లంపల్లి, జనవరి 20(ప్రజాజ్యోతి)**

నెన్నెల మండల కేంద్రంలోని కోణంపేట గ్రామానికి చెందన కమ్మరి కన్నయ్య (75) వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందారు దిక్కు దీము ఎవరు లేరు దశదిన కర్మ కార్యక్రమం లో భాగంగా గ్రామ యువకులు కుటుంబానికి చేయుత నిచ్చారు. కోలావర్ సంఘం యువ నాయకులు 6800, హెల్పింగ్ హ్యాండ్స్ ఫర్ కోనంపేట సంస్థ 3016 మాజీ జడ్పీటీసీ భారతి శంకర్ 25 కిలోల బియ్యం, మాజీ ఉపసర్పంచ్ సుమలత రమేష్ 1000 రూపాయలు దాదాపుగా 10 వేయిల రూపాయలు ఇతర సామాగ్రి అందించి ఆదుకున్నారు.

## నైని బ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తి చేస్తాం..

(మొదటి పేజీ తరువాయి...)

ఎప్పటికీ మర్చిపోలేను, ఆ చర్చలు ఫలవంతం అయ్యాయని తెలిపారు. నైని క్యాప్టివ్ బ్లాక్ అయినందున బొగ్గు గని నుంచి ఉత్పత్తి చేసిన బొగ్గును తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా జైపూర్ లోని 800 మెగావాట్ల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు సరఫరా చేయాలి. జైపూర్ విద్యుత్ ప్లాంట్ నైనీ గని నుంచి దాదాపు 1000 కిలోమీటర్ల దూరంలో ఉంది, లాజిస్టిక్స్ లో చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సింగరేణి ఒడిశాలోని నైనా బొగ్గు గని సమీపంలో పిట్ హెడ్ ఓవర్ ప్లాంట్ గా 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. దీని ద్వారా ఉత్పత్తి వ్యయం తగ్గడంతో పాటు, ఉత్పత్తి అయిన బొగ్గు లాభదాయకంగా ఉపయోగించే అవకాశం ఉంటుందని భావిస్తున్నామని ఒరిస్సా సీఎంకు అందించిన లేఖలో తెలిపారు. 20వ ఈపిఎస్ (ఎలక్ట్రికల్ పవర్ సర్వే) నివేదిక ప్రకారం రాబోయే మూడు దశాబ్దాల పాటు థర్మల్ విద్యుత్కు భారీ డిమాండ్ ఉంటుందన్నారు. 1 మే 2024న ఎం.వో.సి కార్యదర్శి రాసిన లేక ద్వారా గనులకు దగ్గరగా కొత్త థర్మల్ విద్యుత్ ప్లాంట్లను స్థాపించాల్సిన అవసరం ఉందన్నారు. రవాణా ఖర్చును తగ్గించడం, నాణ్యమైన విద్యుత్ సరఫరా, పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి అంశాల నేపథ్యంలో గని నుంచి విద్యుత్తు ఉత్పత్తి లాభదాయకంగా ఉంటుందని లేఖలో పేర్కొన్నారు. సింగరేణి అధికారుల బృందం, ఒడిస్సా అధికారుల బృందంతో జరిగిన చర్చల్లో భాగంగా జరపాడ/తుకుడ అండ్ హండప్ప/బని నాలిని సైట్లు రెండు రాష్ట్రాలకు చాలా ప్రయోజనకరమైనవి, ఇవి ఉపాధి అవకాశాలను సృష్టించడంతో పాటు సానుకూల మౌలిక సదుపాయాల అభివృద్ధిని అందిస్తాయని లేఖలో పేర్కొన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని నైని బొగ్గు గని సమీపంలో సింగరేణి ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టును స్థాపించడానికి తగిన భూమిని కేటాయించేందుకు, ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరుతున్నట్టు డిప్యూటీ సీఎం తన లేఖలో పేర్కొన్నారు.

### ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలను

# షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

## అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ అర్బన్ జనవరి 20 ( ప్రజాజ్యోతి )

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి సంబంధిత అధికారులతో ఆమె నూతన పథకాల లబ్ధిదారుల గుర్తింపుకు రేపటి నుండి ఈనెల 24 వరకు గ్రామ సభల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన సంక్షేమ పథకాల అమలుకు రేపటి నుండి ఈనెల 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యూల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని సూచించారు. నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతి ప్రత్యేక అధికారి తమకు కేటాయించిన గ్రామపంచాయతీలో గ్రామ సభ నిర్వహించాలని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రచురించాలని, గ్రామసభల్లో వచ్చే అర్జీలను స్వీకరించాలని సూచించారు. గ్రామ సభలకు విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో లబ్దిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని, అభ్యంతరాలుంటే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. గ్రామ, వార్డు సభలు, సంక్షేమ పథకాల రోజువారీ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో గోవింద్, డిఆర్డీఓ విజయలక్ష్మి , జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, డిపిఓ శ్రీనివాస్, డిఎస్ఓ కిరణ్ కుమార్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ ప్రక్రియను త్వరగా చేయండి

### జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్



నిర్మల్ అర్బన్ జనవరి 20 ( ప్రజాజ్యోతి )

కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ రైస్ మిలర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీఎంఆర్ సరఫరాపై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ ఒక్క మిల్లరు సిఎంఆర్ సరఫరాలో వేగం పెంచాలని ఆదేశించారు. సీఎంఆర్ సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత మిలర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిర్ధేశిత సీఎంఆర్ లక్ష్యం, పూర్తిచేసిన సరఫరా, నిల్వ ఉన్న ధాన్యం, రోజు వారిగా తరలిస్తున్న ధాన్యపు లారీల వివరాలను మిల్లర్ల వారిగా సమీక్షించారు. రెవెన్యూ, సివిల్ సప్లయ్ అధికారులు క్షేత్ర స్థాయిలో మిల్లులను తనిఖీ చేసి సీఎంఆర్ ప్రక్రియ తీరు, మిల్లులో ధాన్యం నిల్వ, సామర్థ్యం, మిల్లులో నిల్వ ఉన్న ధాన్యం, అన్ లోడింగ్ తదితర అంశాలను పరిశీలించి రోజూవారి నివేదికలను అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్ఓ కిరణ్ కుమార్, డీఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు, మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల శ్రేయస్సే.. ప్రజాజ్యోతి ధ్యేయం

- -పారదర్శకత కు పెద్దపీట వేసే పత్రిక ప్రజా జ్యోతి
- -జవాబు దారితనాన్ని ప్రతిబింబించే ప్రజా జ్యోతి
- -సమాజాన్ని మేలుకొలుపుటలో మేటి దానికదే సాటి
- -అణగారిన వర్గాల ఆశాజ్యోతి ప్రజా జ్యోతి
- -బోథ్ ప్రత్యేక అధికారి వాజిద్ అలీ ఎంపీడీవో ఎల్ రమేష్



బోథ్, జనవరి 20 (ప్రజా జ్యోతి )

బోథ్ మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం బోథ్ ప్రత్యేక అధికారి వాజిద్ అలీ ఎంపీడీవో ఎల్ రమేష్ తో కలిసి ప్రజా జ్యోతి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని అధికారులను ప్రజలకు జవాబుదారితనంగా నిలుపుటలో ప్రతిక్షణం పాటు పడే పత్రిక ప్రజా జ్యోతి అని పేర్కొన్నారు. అలాగే సమాజాన్ని అన్ని రకాలుగా మేలుకొలుపుటలో మేటిగా నిలుస్తున్నదని తెలిపారు. ముఖ్యంగా అణగారిన వర్గాల కు అండగా ఆశాజ్యోతి గా నిలుస్తూ జ్యోతిగా వెలుగులనిస్తూ అందరి పత్రికగా నిలుస్తున్నదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ అతుల్ కుమార్, పర్యవేక్షణ అధికారి రాజేశ్వర్, ఏపీవో జగ్దే రావు, ప్రజా జ్యోతి నియోజకవర్గ ప్రతినిధి, షేక్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులు భద్రతా చర్యలు మరింత పటిష్టం చేసుకోవాలి






నిర్మల్ అర్బన్ జనవరి 20 ( ప్రజాజ్యోతి )

బ్యాంకులలో భద్రతా చర్యలను మరింత పటిష్టం పరుచుకోవాలని నిర్మల్ ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల పేర్కొన్నారు. సోమవారం నిర్మల్ జిల్లా ఎస్పీ కార్యంలో ఆయా బ్యాంకు అధికారులు, మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో బ్యాంకులలో దొంగతనం జరగకుండా భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఏటీఎం సెంటర్ల దగ్గర మరింత భద్రత పెంచాలని సూచించారు. ఇందులో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా, లీడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్, ఆయా సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామ సభలను పగడ్బందీగా నిర్వహించాలి

### బోథ్ మండల ప్రత్యేకాధికారి వాజిద్ అలీ.



బోథ్, జనవరి 20 (ప్రజా జ్యోతి )

బోథ్ మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక అధికారి వాజిద్ అలీ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుండి 24 వరకు జరిగే ప్రజా పాలన గ్రామసభలను ప్రణాళిక ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి వాజిద్ ఆలీ అధికారుల సమావేశంలో ఆదేశించినట్లు పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం ప్రారంభించబోతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ,ఆత్మీయ భరోసా నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాల అర్హుల జాబితాలను ప్రకటించాలని, తెలిపారు. ముఖ్యంగా జాబితాలో లేని అర్హులైన సభ్యుల వివరాలను సేకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యల్.రమేష్, ఎం పి ఓ అతుల్ కుమార్, ఏపీవో, జగ్దే రావ్, పర్యవేక్షకులు రాజేశ్వర్ లు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ద్వారా సర్టిఫికెట్ ఇవ్వాలి



నార్నూర్ జనవరి 20 (ప్రజాజ్యోతి )

ఎస్సీ మాంగ్ కుల సర్టిఫికెట్ ఆర్డీవో ద్వారా కాకుండా ఏమార్వో కార్యాలయం ద్వారా అందించాలని మాంగ్ సమాజ యువకులు ఏమార్వో రాజలింగు కు సోమవారం వినతిపత్రం అందజేశారు. కుల సర్టిఫికెట్ ఆర్డీవో ద్వారా తీసుకోవడంలో చాలా సమయం పడుతుందని, పై చదువుల కొరకు లేదా ఏదైన ఉద్యోగం దరఖాస్తు చేసుకువడం కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. గాయక్వాడ్ చంద్రకాంత్, తాతే రావ్, జీవాలే చంద్రకాంత్, రాహుల్ ,సంతోష్, దినేష్, సాయి, ప్రశాంత్ పాల్గొన్నారు.

## యశోద ఫౌండేషన్.. కుట్టు మిషన్ కేంద్రం ప్రారంభం

బోథ్, జనవరి 20 (ప్రజా జ్యోతి )






బోథ్ మండల కేంద్రం లోని ఫ్రెండ్స్ క్లబ్ వద్ద యశోద ఫౌండేషన్ వారి కుట్టు మిషన్ కేంద్రం ను సోమవారం బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి,మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్,మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం యశోద ఫౌండేషన్ డైరెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ యశోద ఫౌండేషన్ ద్వారా ఇప్పటి వరకు చాలా కేంద్రలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అలాగే ఈ కుట్టు మిషన్ ద్వారా పేదలకు తక్కువ ధరకు దుస్తులు కుట్టించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బత్తుల రమేష్,రైతు నాయకుడు గడ్డల నారాయణ,డాక్టర్ గౌస్ మహిళలు పాల్గొన్నారు

## రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడిగా శ్రీపెల్లి సుభాష్.

*నిర్మల్ అర్బన్ జనవరి 20 ( ప్రజా జ్యోతి )*




భారత సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ యొక్క తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడిగా శ్రీపెల్లి సుభాష్‌ను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర ఆక్టివిటీ అధ్యక్షులు సయ్యద్ హైదర్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయనకు కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ హైదర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా, జిల్లాలోనూ విస్తృతమైన అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. అనంతరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గ్రామస్థాయిలో ఆర్టిఐ కార్యకర్తలను తయారు చేయడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయి, మండల, డివిజన్, జిల్లా కమిటీలను పటిష్ట పరచడం జరుగుతుందన్నారు. కమిటీల నియామకం తరువాత విద్యాసంస్థలలో సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## మధ్యాన భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



*నార్నూర్ జనవరి 20(ప్రజా జ్యోతి )*

మధ్యాన భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని మండల కేంద్రంలో మధ్యాన భోజన రాష్ట్ర సభ్యుడు ఝాడే. నాందేవ్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి అనిత వినతి పత్రం అందజేశారు .కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాన భోజన కార్మికులకు వంట సరుకులు కోడిగుడ్లు నిత్యావసర సరుకులు ప్రభుత్వాలే సరఫరా చేయాలి. మాకు మార్కెట్ లో కోడిగుడ్డు ధర ఎనిమిది రూపాయలకు లభిస్తుంది కానీ మాకు ప్రభుత్వం ఐదు రూపాయలకు మాత్రమే చెల్లిస్తుంది మేము బయట అప్పులు చేసి పిల్లలకు వండి పెడుతున్నాము కొడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలి మరియు మెనూ చార్జీలు ఒక్క విద్యార్థికి 25రూపాయలు చెల్లించాలి.వంట కార్మికులను తొలగించకుండా జి.యో విడుదల చేయాలి.రాష్ట్ర ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మధ్యాన భోజన కార్మికులకు కనీస గౌరవ వేతనం పదివేల రూపాయలు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగింది వెంటనే తొందరలో అమలు చేయాలి.వంట పాత్రలు మరియు సరుకులు ప్రభుత్వమే సరఫరా చెయ్యాలని కోరుతున్నాము అని చెప్పడం జరిగింది.గత తొమ్మిది నెలలుగా 9వ 10వ తరగతుల కోడిగుడ్ల బిల్లులను విడుదల చేయాలి. ఈ కార్యక్రమంలో ఝాడే.తాయి , మన్నల బాయి, సక్రవంతి, సలిమా, కవిత, శివబాయి, సులోచనబాయి, పాల్గొన్నారు.

## టివిఎసి జెఎసి ఆధ్వర్యంలో ఆర్టిజన్ల రిలే నిరాహార దీక్షలు




*నిర్మల్ టౌన్ జనవరి,20(ప్రజాజ్యోతి )*

విద్యుత్ సంస్థలో ఆర్టిజన్స్ కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20 నుండి 24 వరకు నిర్మల్ విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయం ఎదుట టివిఎసి జెఎసి ఆధ్వర్యంలో సోమవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ ఆర్టిజన్లను కన్వర్షన్ చేయడం ద్వారా సంస్థకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఉండవన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టివిఎసి జెఎసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారిని పునరుద్ధరిస్తే...
# లక్షల ఎకరాల సాగు భూమి

**అధికారుల్లారా నాయకుల్లారా, రైతుల పట్ల ఆలోచించండి,**

**తొమ్మిది కిలోమీటర్లు రోడ్డు వేస్తే లక్షల ఎకరాలు సాగవుతాయి రైతుల ఆశా జల్లు**

**బజార్ హత్నూర్ నుంచి కౌట వరకు రెండు గొలుసుల రహదారి కను మరుగయ్యేట్టుంది..**

**దారి పొడవున అక్కడక్కడ దారి భూమి ఆక్రమణకు గురి...**



*బజార్ హత్నూర్, జనవరి 20, ప్రజాజ్యోతి*

బజార్ హత్నూర్, ఆదిలాబాద్ జిల్లాలోని పాత బోథ్ తాలూకా పరిధిలో ఒక రహదారి ఉండేది. ఆ రహదారిని పునరుద్ధరిస్తే లక్షల ఎకరాలసాగు భూమి సాగు లోకి వస్తుంది.ఇదేమి ఎవరైనా వింటే వింతగా అనిపిస్తుంది. ఆచ్చర్యం కల్గితుంది కదూ!చెరువు, లేదా ప్రాజెక్టు నిర్మిస్తే వ్యవసాయభూమి సాగు అవుతుంది అంటారు. కానీ రోడ్డు పునరుద్ధరణ చేస్తే ఎట్లా అని వినటానికి వింత అని పించవచ్చు కానీ ఇది ముమ్మాటికి నిజం.వివరాలు ఇలా ఉన్నవి. గత వారం రోజులుగా ముద్ర, ప్రజాజ్యోతి పత్రిక మిత్రులు ఈ రహదారికి సంబందించిన వివరాలు అక్కడ తిరిగి సేకరించారు.ఈ రహదారి ఇప్పుడు బండ్ల బాటగా కొనసాగుతుంది. స్వాతంత్రము సిద్ధించక పూర్వం నుంచి ఈ ప్రాంతానికి పెద్ద రహదారి ఇది. నిజాం పరిపాలనలో కౌట (బి ), బజార్ హత్నూర్ (బి )గ్రామాలు బోథ్ తాలూకా లో పెద్ద వ్యాపార కేంద్రాలుగా ఉండేవి. వీటిని గిర్దావర్ సెంటర్లుగా పరిగనించేవారు. గ్రామం పేరు రాసి బ్రాకెట్ ( బి )రాస్తే బి అంటే బుజర్గ్ అని ఉర్దు లో పెద్ద అని, (కె )అని రాస్తే కుర్ద్ అంటే చిన్న అని అర్ధం. అందుకే ఇప్పటికి కొంతమంది వక్తలు ఉపన్యాసం ఇచ్చేటపుడు "గుజర్గయేసో బుజర్గోలోగ్ "అని పదం వాడుతుంటారు. అలా అంటే మరణించిన పెద్దలని గౌరవంగా పిలుస్తారు. ఇలాంటి బుజుర్గో గ్రామాలను ఒక్కొక్క బూస్వాములకు అప్పనంగా ఇచ్చి పరిపాలన చేసి ప్రభుత్వం కు కప్పము కట్టాల్సి ఉండేది.అప్పుడు రోడ్లు, రహదారులు వీటి మధ్య వెడల్పుగా ఉండి వాణిజ్య సంబంధం కారణంగా రాకపోకలు కొనసాగేది. అయితే స్వాతంత్రం వచ్చిన పిదప హైదరాబాద్ నుంచి ఇటు నాగ్పూర్ అటు బెంగుళూరు వరకు హైవే రోడ్డు వేయబడ్డది. హైవే నెంబర్ 7గా పిలిచే వారు ప్రస్తుతం అది హైవే అథారిటీ అఫ్ ఇండియా గా పిలుస్తున్నారు. ఈ హైవే రోడ్డు మార్గం అప్పుడు సర్వే ప్రకారం నిర్మల్,వడూర్, పొచ్చేర, కౌట (బి ),డేరా,రాం నగర్ బంద్రేవ్, బజార్ హత్నూర్ చింతల్ సాంగ్వి, మాడగూడ, మోర్కండి, బరంపూర్, ఆదిలాబాద్ గుండా వెళ్ళేది. కానీ వడూర్ అప్పుడు దనాగారంగా (ట్రెసరి )గా నిమ్మనాయుడు పరిపాలన కింద ఉండి అనుమతి లభించని కారణంగా వాంకిడి, నేరడిగొండ, కుప్టి, ఇచ్చోడ, గుడిహత్నూర్, సీతాగొంది మీదుగా ఆదిలాబాద్కు నాగ్పూర్, హైదరాబాద్ కారిడార్ వెళ్లి పోయి ఈ ప్రాంతం కు రోడ్డు లేక రాకపోకలు సరిగా లేక ఆ ప్రాంతంలోని పల్లెలు నిర్మానుశ్య ప్రదేశాలుగా మారాయి. అప్పటి వరకు ఈ ప్రాంతం లక్షల ఎకరాలు సాగై నిజాం ప్రభుత్వంకు బోథ్ ప్రాంతం నుంచి ఎనలేని ఆర్థిక ప్రదేశంగా ఉండేది.ప్రస్తుతం కౌట (బి ) రహదారి సొనాల మీదుగా మహా రాష్ట్రము వరకు విస్తరణ చేస్తూ వెళ్ళింది కానీ, ఈ రహదారి విషయం సమాన్య ప్రజలకు తప్ప నాయకులకు అవగాహన లేక వెనుక బడిపోయింది.







కేవలం బజార్ హత్నూర్ నుంచి 9 కిలోమీటర్లు దూరం మాత్రమే ఉంది. మధ్యలో ప్రస్తుతం డేరా, కొత్తపల్లి, కోట, రామనగర్, డేరా ఆమ్లెట్ గ్రామం మొహాదా, బంద్రేవ్, చింతల సాంగ్వి శివారం గ్రామాలు, భూములు బోసి పోయి ఉన్నవి. వర్షాలు పడే కాలంలో రైతులు అష్టకష్టాలు పడి రహదారి సరిగా లేక అరకొర పంటలు సాగు చేస్తున్నారు.ఈ తొమ్మిది కిలోమీటర్లు మేర బజార్ హత్నూర్ నుంచి కౌట పానాది గుండా కౌట గ్రామం వరకు ఇంటర్నల్ లింకు రోడ్డు ఏర్పాటు చేసే మధ్యలో ఉన్న గ్రామాలకు రోడ్డు ఏర్పాటు అవుతుంది.. ఈ నిజాం కాలం నాటి రోడ్డును పునరుద్ధరణ చేసినట్లు అవుతుంది. లక్షల ఎకరాలు వ్యవసాయం సాగవుతుంది. రాష్ట్రంకు ఆర్థిక పుష్టి కల్గడమే కాకుండా ఈ ప్రాంతంలో ని ఎస్ ఈ, ఎస్ టీ, బిసి తదితర సన్న చిన్న కారు రైతులకు ఎంతో మేలు కల్గుతుంది. రోడ్డు శాఖ వారు, రెవిన్యూ అధికారులు కల్సి ఈ నిజాం కాలం నాటి రహదారి (రెండు గొలుసులు వెడల్పు పెట్టు )ని సర్వే చేసి పునరుద్ధరణ చేయాలి అని ఈ ప్రాంతం రైతులు, ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వంను డిమాండ్ చేస్తున్నారు. పురాతన కట్టడాలు, చారిత్రకా ప్రదేశాలు రక్షణ చేయాల్సిన బాధ్యత పాలకప్రభుత్వం లు చేయాల్సిన అవసరం ఉంటుంది.. ఈ దారిలో పురాతన గ్రామాలు, కొన్ని పర్యాటక ప్రదేశాలు ఉన్నవి.బజార్ హత్నూర్ మండల పరిధిలో గల కొత్తపల్లి గ్రామం కు ఈ రహదారి కి మధ్యలో ప్రసిద్ధ పురాతన ఏకో నారాయణ స్వామి ఆలయం కూడా ఉంది. ఈ దేవాలయం 90 సంవత్సరాలక్రితం నుంచి ఉందని, ప్రసిద్ధి బజార్ హత్నూర్ గ్రామ విట్టల్ మందిర పూజారి చేతుల మీదుగా ప్రతిస్థాపన జరిగిందని పూర్వీకులు ద్వారా తెల్సింది. ఈ రోడ్డు వేస్తే ఆగుడికి వెళ్లే భక్తులకు కూడా ఉపయోగం ఉంటుంది. వేటన్నిటిని దృష్టిలో ఉంచి ప్రభుత్వం సంకల్పం చేస్తే ఎంతో మంచిది. ఇక ప్రభుత్వం ఈ మార్గం చేపట్టిన ఎడల ఆదిలాబాద్ నుంచి బోథ్ నియోజకవర్గం కు మోర్కండి మీదుగా అటు అడెల్లి పోచ్చమ్మ గుడి వరకు పలు విధాలుగా సౌకర్యం వంతంగా ఉంటుంది. ప్రభుత్వం రాజకీయ నాయకులు, పెద్దలు ఈ నిజాం నాటి రహదారి పునరుద్ధరణకు శ్రీకారం ఎప్పుడు చేస్తారోనని జనాలు ఎదిరి చూడకుండా త్వరగా చర్యలు చేపట్టాలని పలువురి అభిప్రాయం



# ఐచర్ వ్యాన్ బోల్తా ఘటనలో గాయాలైనవారికి మెరుగైన చికిత్సలు అందించాలి

### మాజీ ఎంపీ సోయం బాపూరావు

### రిమ్స్ అస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన సోయం

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 20, (ప్రజాజ్యోతి)**



గుడిహత్నూర్ మండలం సూర్యగూడా గ్రామంలోని ఆదివాసులు పుష్య మాసం సందర్భంగా జంగుబాయి దేవస్థానదర్శనానికి వెళ్తూ మార్గమధ్యలో నార్నూర్ మండలం కొత్తపెల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంతో రిమ్స్ అస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆదివాసులను మాజీ ఎంపీ సోయం బాబూరావు పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ సోయం బాపూ రావ్ వెంట రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, రిమ్స్ అస్పత్రి వైద్యుల బృందం ఉన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి సోయం బాపూ రావ్ మాట్లాడుతూ క్షతగాత్రులకు మెరుగైన కార్పొరేట్ స్థాయి వైద్య సహాయం అందించాలని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ కి వైద్య సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. జంగుబాయి దేవస్థాన దర్శనానికి వెళ్లే భక్తులు వాహనాలు కండిషన్ లో ఉన్నవాటిని తీసుకు పోవాలని, జంగుభాయి దీక్ష దారులకు ఆదివాసులకు మీడియా ద్వారా మాజీ ఎంపి సోయం బాపూరావ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్య నిర్వాహక అధ్యక్షుడు భూపెల్లి శ్రీధర్. జిల్లా కాంగ్రెస్ ఆదివాసీ విభాగం చైర్మన్ సేద్మకి. ఆనంద్ రావ్, యువజన కాంగ్రెస్ మాజీ పార్లమెంట్ అధ్యక్షులు ఆత్రం వెంకటేష్, జిల్లా ఆదివాసీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ అర్క శేష రావ్, జిల్లా కాంగ్రెస్ ఆదివాసీ విభాగం వైపు చైర్మన్ మర్సకోల. అశోక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలాజీ పటేల్, కరాడే బ్రహ్మానందం, మాజీ సర్పంచ్ జలంధర్, అక్కపెల్లి లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత

### స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బిజెపి గెలుపు ఖాయం

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

### పలువురు కాంగ్రెస్ బిఆర్ఎస్ ల నుంచి బిజెపిలో చేరిక

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 20, (ప్రజాజ్యోతి)**



తన గెలుపు కై కృషిచేసిన నియోజకవర్గ ప్రజల సమస్యల పై పరిష్కరించడానికి, ఎల్లప్పుడూ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానని, రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లోనూ బిజెపి గెలుపు ఖాయం అని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గిమ్మ గ్రామానికి చెందినటువంటి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పాయల శంకర్ కండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా పార్టీ తరపున మనస్ఫూర్తిగా వారికి స్వాగతం పలికారు. గిమ్మ గ్రామస్తులు చాలా చైతన్యవంతమైనటువంటి వారని, ఆ గ్రామం ఆలోచన చాలా గొప్పగా ఉంటుందని, ఎప్పుడు కూడా తనకు ప్రతిసారి మేమున్నాం మీకు అండగా అంటూ, ఎప్పుడూ ఆధైర్యపడొద్దని నాకు మనోధైర్యం ఇచ్చినటువంటి గ్రామం అని కొనియాడారు. మన స్ఫూర్తిగా రేపు రాబోయే రోజుల్లో కూడా భారతీయ జనతా పార్టీని మరింత బలుపేతం చేసి తాను చేస్తున్నటువంటి పోరాటానికి గ్రామస్తులు సంపూర్ణ మద్దతు ఉంటుందని భరోసా ఇవ్వడం సంతోషకరమన్నారు. జైనథ్, బోరజ్ మండలం స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గ సమస్యలు ఎక్కడ అవకాశం వచ్చినా ఆ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కారం కావాలన్నారు. ఇళ్లు లేని వారికి ఇళ్లు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కారం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఏ రకంగానైతే శాసన సభకు నిండు మనసుతో గెలిపించారో అదేవిధంగా స్థానిక సంస్థలలో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. పార్టీలో చేరిన వారందరినీ కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామన్నారు. కొత్త పాత తేడా లేకుండా పార్టీలో సముచిత స్థానం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, రాందాస్, అశోక్ రెడ్డి, మోహన్, విజయ్, సన్నీ, అడెల్లు, ముకుంద్ తదితరులున్నారు. పార్టీలో చేరిన వారిలో శివన్న, సంజు, రాజశేఖర్, సంతోష్, సాయి, జనార్ధన్, మురళి తదితరులున్నారు.

## ఐచర్ వాహనం బోల్తా ఘటనలో గాయపడ్డ వారికి మెరుగైన చికిత్సలు





### క్షతగాత్రులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 20, (ప్రజాజ్యోతి)**



ఐచర్ వాహనం బోల్తా పడిన ఘటనలో గాయపడ్డ వారిని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి ఘటన వివరాలను తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు సూచించారు. ఆదివారం జరిగిన ఐచర్ వాహనం లో జంగూబాయి జాతరకు వెళ్తూ కెరమేరి ఘాట్ వద్ద ఐచర్ వాహనం బోల్తా పడిన ఘటనలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ అన్నారు. స్థానిక రిమ్స్ ఆస్పత్రిలో 35 మంది చికిత్స పొందుతున్నారని, ప్రతీ వార్డులలో ఉన్న క్షతగాత్రులను పరమార్షించి వారి ఆరోగ్య పరిస్థితి పై వైద్యాధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు చనిపోవడం భాదాకరమని, కొందరికి సర్జరీ చేయడం జరుగుతుందని అన్నారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ట్రీట్ మెంట్ అందించడం జరుగుతున్నదని ఆన్నారు. ఇందులో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## టిబి నిక్షయ్ శివిర్ కార్యక్రమం



**బోథ్, జనవరి 20 (ప్రజా జ్యోతి)**

బోథ్ మండలంలోని అందూర్ గ్రామంలో సోమవారం వంద రోజుల నిక్షయ్ శివిర్ టిబి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ డేవిడ్ సంధ్యాలు తెలుపుతూ ప్రజలందరి సహకారం సమిష్టి కృషితో వంద శాతం సమాజం నుండి క్షయ వ్యాధిని నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా మొదటగా లక్షణాలను గుర్తించినట్లయితే వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. అలాగే 36 మంది వ్యక్తుల నమూనాలను సేకరించినట్లు చెప్పారు. కార్యక్రమంలో అనిత, హెచ్ ఈ, యశోద, ఎంఎల్ హెచ్పి, శృతి, ఏఎన్ఎం, అర్చన, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య పాఠశాల టాప్ 3 విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 20, (ప్రజాజ్యోతి)**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులలో మెరుగైన ఆరోగ్యం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరోగ్య పాఠశాలల్లో టాప్ 3 లో నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రంతో పాటు నగదు ప్రోత్సాహకం అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఆరోగ్య పాఠశాలలో భాగంగా టాప్ 3 లో నిలిచిన స్టూడెంట్ చాంపియన్ విద్యార్థులకు డైట్ కాలేజ్ లో నిర్వహిస్తున్న ఫైనల్ ఎగ్జామ్ ను సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. ఆరోగ్య పాఠశాల జిల్లా స్థాయి పోటీలు డైట్ కళాశాల లో 11 గంటల నుండి జరిగాయి. 18 మండలాల నుండి ముగ్గురేసి చొప్పున మండల స్టూడెంట్ ఛాంపియన్స్ హాజరయ్యారు. ఇందులో నుండి జిల్లా స్థాయిలో మొదటి ముగ్గురిని సెలెక్ట్ చేసి (జనవరి 26 రోజు) రిపబ్లిక్ డే కార్యక్రమాలలో భాగంగా వారికి సర్టిఫికెట్, తో పాటు నగదు పురస్కారం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్వయంగా పరీక్ష నిర్వహణను పరీక్షించి పలు సుచనలు చేశారు. డీఈవో టి ప్రణీత పర్యవేక్షణలో ఈ పోటీలను ఆరోగ్య పాఠశాల జిల్లా కన్వీనర్ డి అజయ్ కుమార్, ఆరోగ్య పాఠశాల రిసోర్స్ పర్సన్స్ బృందం నిర్వహించారు.

## ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 20, (ప్రజాజ్యోతి)**

గత శనివారం స్థానిక ఐసీఐసిఐ బ్యాంకులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న బేల మండలం రేణిగూడ కు చెందిన రైతు జాదవ్ దేవరావ్ కుటుంబాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలా దేవి తో కలిసి పరమార్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఆదేశాల మేరకు రైతు కుటుంబాన్ని పరామర్శించి, రైతు ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకొని ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఇందులో డీఎస్పీ జీవన్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## జన్నారంలో రేపటి నుంచి గ్రామసభలు



**జన్నారం జనవరి 20( ప్రజా జ్యోతి న్యూస్ )**

జన్నారం మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం నుంచి గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ రాజ మనోహర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి మండలంలోని అన్ని గ్రామాల్లో జనవరి 21 నుంచి 23 వరకు గ్రామ సభలు జరుగుతాయన్నారు. ఇందులో నూతన రేషన్ కార్డులదరఖాస్తులస్వీకరణ,ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసాపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

## మోడల్ ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భూమి పూజ

### ఇందిరమ్మ గృహ నిర్మాణం సర్వే పకడ్బందీగా నిర్వహించాలి అర్హులకు ప్రభుత్వ పథకాలు అందాలి



**సిర్పూర్‌టి జనవరి 20, (ప్రజా జ్యోతి )**

సిర్పూర్ టి మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మోడల్ ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండే విట్టల్, సోమవారం భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఫ్యామిలీ డిజిటల్ కార్డ్స్ అందజేస్తామని అన్నారు, నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు కావడం జరిగిందన్నారు.70గజాలభూమిలో 400స్కెయర్ యాడ్స్ భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం జరుగుతుందన్నారు. రెండవ విడతలో భూమిలేని నిరుపేదలకు 120గజాలలో భూమితో పాటు ఇల్లు కట్టిస్తామన్నారు. జనవరి 26న రిపబ్లిక్ డే రోజున ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న నాలుగు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహిస్తున్నదని తెలియజేశారు. వ్యవసాయ భూమిలేని కూలీలకు సంవత్సరానికి 12000 రూపాయలు రెండు విడుదలగా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తామన్నారు. అదేవిధంగా వ్యవసాయానికి యోగ్యంగా ఉన్నభూమంతటికి రైతుబంధు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భవననిర్మాణ డి.ఇవేణుగోపాల్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యనారాయణ, ఇరు వర్గాల కార్యకర్తలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

### – జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం నాయక్

**నస్పూర్ కలెక్టరేట్, జనవరి 20 (ప్రజాజ్యోతి ):**

జిల్లాలోని డిగ్రీ ఉత్తీర్ణులైన బిసి, ఎస్‌సి, ఎస్‌టి, ఈబిసి అభ్యర్థులకు ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం నాయక్, బి.సి. స్టడీ సర్కిల్–ఆదిలాబాద సంచాలకులు జి. ప్రవీణ్‌కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 15వ తేదీ నుండి 4 నెలల ఉచిత శిక్షణ ప్రారంభించడం జరుగుతుందని, అభ్యర్థులకు బుక్ ఫండ్, ప్రతి నెల స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50వేల రూపాయలు, పట్టణ (ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని, అభ్యర్థుల ఎంపిక విధానం రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 9వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. టీజీబీసీస్టడీసర్కిల్. ఈజిజి.గోవ్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన అభ్యర్థులకు ఫిబ్రవరి 12 నుండి 14వ తేదీ వరకు ధృవపత్రాల పరిశీలన ఉంటుందని తెలిపారు. ఇతరవివరాలకు 08732–221280నంబర్‌లో సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సింగరేణి విశ్రాంత కార్మికులకు తెల్ల రేషన్ కార్డులు

### మంచిర్యాలకు 9,10తేదీన ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రుల రాక

### – ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు



**మంచిర్యాల నియోజకవర్గం, జనవరి 20 (ప్రజాజ్యోతి ):**

సింగరేణి విశ్రాంత కార్మికుల కు తెల్ల రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు వెల్లడించారు.సోమవారంస్మశానవాటికపనులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. దరఖాస్తులు పరిశీలించిన పిదప సింగరేణి లో ఉద్యోగ విరమణ పొందిన కార్మికులు రేషన్ కార్డులు అందజేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మంచిర్యాల ను విద్యా, వైద్యంకు ప్రధాన కేంద్రంగా మారుస్తానని అన్నారు. ఉన్నతమైన విద్య, వైద్యం అందిస్తానని హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు చదువు, వైద్యం కోసం వెళ్ళే పరిస్థితి తీసుకురానని చెప్పారు. ఎన్నికలు తొమ్మిది నెలల ముందు అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసి ఆతర్వాత పూర్తిగా ప్రజల్లో మమేకం అవుతానని తెలిపారు. ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు పురోగతి దశలో ఉన్నాయని చెప్పారు. ఐబీ స్థలంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం యుద్ధప్రాతిపదికన జరుగుతోందని తెలిపారు. జాతీయ స్థాయిలో ఫిష్ పాండ్ మంజూరు కాగా టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. స్మశాన వాటిక నిర్మాణం పనులు చకచకా జరుగుతుండగా శివరాత్రి కి ప్రారంభిస్తామని అన్నారు. గోదావరి ఒడ్డున తీసిన మట్టి స్మశాన వాటికకు వినియోగించామని మాజీ ఎమ్మెల్యే ఆరోపించినట్లు అమ్ముకోలేదని వివరణ ఇచ్చారు. జాతీయ స్థాయిలోనే ఒకటి, రెండు చోట్ల మినహా ఇలాంటి స్మశాన వాటిక లేదని అన్నారు. నాలుగు ఎకరాల విశాల స్థలంలో ఐదు కోట్ల రూపాయలు వ్యయంతో నిర్మాణం జరుగుతోందన్నారు. సోలార్ విద్యుత్, 12 రోజుల ఖర్మ ప్రక్రియ అక్కడే ఉండి నిర్వహించడానికి ప్రత్యేక గదులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు 9,10 తేదీల్లో ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, ఇరువురు మంత్రులు మంచిర్యాల కు రానున్నట్లు ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. పురోభివృద్ధి లో ఉన్న అభివృద్ధి పనులను, పట్టణాన్ని పరిశీలిస్తారని పేర్కొన్నారు. భట్టి, పర్యటన తో అదనపు నిధులు మంజూరు అవుతాయని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, అధికారులు, కాంగ్రెస్ నేతలు తదితరులు ఉన్నారు.

## సింగరేణి స్థలాలలో నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలి

### – మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు

**నస్పూర్, జనవరి 20 (ప్రజాజ్యోతి ):**



నస్పూర్ మున్సిపాలిటీ 7వ వార్డు లోని ఆరుణక్కనగర్ లో మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావుతో కలిసి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ పర్యటించారు. పర్యటన అనంతరం నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ.. అరుణక్కనగర్ లో పర్యటన ఉద్దేశం ప్రజలతో మాకు ఉన్న అనుబంధాలు, మాకు ఓట్లు వేసిన ఓటరు మహాశయులను కలిసే దిశగా అంతే కాకుండా ఆనాడు దివాకర్ రావు ఎమ్మెల్యేగా, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాకున్న అవగాహనతోనే ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కి శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని చెప్పడం జరిగింది. 2004,2009 లో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పట్టాలు ఇవ్వాలని చెప్పిన ఇవ్వలేదు, కానీ కెసిఆర్ మేధాశక్తితోని, అనుభవంతోని, అధికారుల అందరితో మాట్లాడి దాదాపు 2800 మందికి శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో పట్టాలు ఇవ్వడం జరిగింది అన్నారు. 100గజాలు ఉన్నస్థలాలకు ఉచితంగా, అంత కన్నా ఎక్కువ ఉంటే కొంత డబ్బును పట్టాదారులు, ప్రభుత్వానికి చెల్లించి, పట్టాలు చేసుకున్నారు. ఈ పట్టాలు వారికి వచ్చేలా చేసిన ఘనత ఇక్కడ దివాకర్ రావుది అయితే అక్కడ కేసీఆర్ ది అని అన్నారు. సింగరేణి ఏరియాలో ఉన్న ఇళ్లకు రేకులు వేసుకుందాంమన్న, గోడ కట్టుకుందాంమన్న, సింగరేణి అధికారులు వచ్చి ఎవరిని కట్టనివ్వని సందర్భం నుండి పట్టాలు ఇచ్చినప్పటి నుండి బ్రహ్మాండంగా బిల్డింగులు కట్టుకుంటున్నారు అని అన్నారు. దాదాపు ఇంకా 1000మంది వరకు పట్టాలకోసం దరఖాస్తు పెట్టుకుని ఉన్నారు. ఇంకా శ్రీరాంపూర్ లోని కృష్ణకాలనీ, ఆర్కే–6, ఇంకా కొన్ని ప్రాంతాలలో ఇవ్వాలని ఆనాటి ముఖ్యమంత్రికి వారు చెప్పడం జరిగింది అని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 13 నెలలు అయింది అప్పటినుండి పట్టాల ఊసే లేకుండా పోయిందని అన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని మా ప్రజలకు పట్టాలి ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అలాగే నస్పూర్ మున్సిపాలిటీకి 25 కోట్ల రూపాయలు ఆనాటి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీకి మంజూరు చేపిస్తే ఇప్పుడున్న స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం దానిని రద్దు చేయడం జరిగింది. 25 కోట్ల రూపాయలను ఏ విధంగా రద్దు చేశారు. ఇంతకంటే ఎక్కువ నిధులు మున్సిపాలిటీకి తీసుకువచ్చి అభివృద్ధి చేయాలని వారు డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ప్రాంతంలో ఉంటున్న సింగరేణి కార్మికులకు, కారుణ్య నియామకాల ద్వారా ఎంతోమంది సింగరేణి కార్మికుల పిల్లలకు ఉద్యోగం వచ్చింది అంటే ఆ ఘనత కేసీఆర్ దే అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నస్పూర్ పట్టణ అధ్యక్షులు అక్కూరి సుబ్బన్న, నస్పూర్ పట్టణ సెక్రెటరీ మెరుగు పవన్, కౌన్సిలర్లు వంగ తిరుపతి, నాయకులు ముక్కెర వెంకటేష్, గుంట జగ్గయ్య, కుమ్మమ్ రాజేశ్వర్ రెడ్డి, పెట్టం నరేష్, జాడి బాను చందర్, సిద్ధం తిరుపతి, బండారి తిరుపతి, తిరుమల్ రావు, సుంకనపెల్లి రమేష్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, శంకర్, మహేష్, యువజన విభాగ నాయకులు కాటం రాజు, కందుల ప్రశాంత్, నోముల నరేందర్ రెడ్డి, ప్రవీణ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్కు అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

### – జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు

**నస్పూర్ కలెక్టరేట్, జనవరి 20 (ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించే అఖిల భారత సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ లో భాగంగా 2024–25 సంవత్సరానికి గాను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు సివిల్ సర్వీసెస్ (ప్రభుత్వ ఉద్యోగులు), ఉద్యోగుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొనదలచిన వారు ఈ నెల 23, 24 తేదీలలో హైదరాబాద్ లో జరుగనున్న రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో పాల్గొని ఎంపిక కావలసి ఉంటుందని తెలిపారు. అథ్లెటిక్స్, క్రికెట్, చెస్ (పురుషులు, మహిళలు), క్యారమ్ (పురుషులు, మహిళలు), హాకీ (పురుషులు, మహిళలు), పవర్ లిఫ్టింగ్ (పురుషులు, మహిళలు), స్విమ్మింగ్ (పురుషులు, మహిళలు), టేబుల్ టెన్నిస్, వాలీబాల్ (పురుషులు, మహిళలు), వెయిట్ లిఫ్టింగ్ (పురుషులు, మహిళలు), బెస్ట్ ఫిజిక్, రెజ్లింగ్ గ్రీకో రోమన్, ఖో–ఖో, యోగ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల సివిల్ సర్వీసెస్ (ప్రభుత్వ ఉద్యోగులు), ఉద్యోగులు ఈ నెల 21వ తేదీ మధ్యాహ్నం 2 గం॥ల లోపు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా యువజన క్రీడా శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఇతర వివరాలకు 9968589284నంబర్ లో సంప్రదించవ్చని, ఆసక్తి గల సివిల్ సర్వీసెస్ ఉద్యగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మహిళలకు చట్టాల పైన అవగాహన సదస్సు

**కౌటాల, జనవరి 20 (ప్రజాజ్యోతి )**




జిల్లా ఎస్పీ శ్రీ.శ్రీనివాస్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు శ్రీ . ప్రభాకర్ రావు అడిషనల్ ఎస్పీ గారి పర్యవేక్షణలో కాగజ్ నగర్ డివిజన్ పరిధిలో హై స్కూల్ ముత్యంపేట్ కౌటల మండలంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కాగాజ్ నగర్ డివిజన్ షీటీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ, మహిళలపై హింస , ఈవ్టీజింగ్ , సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీంను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన గుడ్ టచ్.మరియు బ్యాడ్ టచ్ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం కాగాజ్ నగర్ ఫోన్ నంబర్ 8712670565 కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ , ధర్మయ్య మరియు సిబ్బంది షీ టీం సభ్యులు రమాదేవి సునీత, మరియు భరోసా సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# సీఐటీయు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ఖాళీ ప్లేట్లతో ఆందోళన చేపట్టిన అస్పత్రి అవుట్ సోర్సింగ్ వర్కర్లు





**బెల్లంపల్లి, జనవరి 20 (ప్రజాజ్యోతి)**

మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి వంద పడకల ఏరియా ఆసుపత్రిలో ఎస్.ఎస్.వి క్రియేషన్స్ ఏజెన్సి ప్రభుత్వ జీవో నెంబర్ 60ను అమలు చేయడం లేదని, 11 నెలలుగా పీఫ్, ఈఎస్ఐ చెల్లించకుండా కార్మికులను మోసం చేస్తున్న ఏజెన్సీ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని , అలాగే పెండింగ్లో ఉన్న ఐదు నెలలు జీతాన్ని చెల్లించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఖాళీ ప్లేట్లతో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రజావాణిలో కలెక్టర్ కు, జిల్లా ఉపాధి కల్పన అధికారికి, అసిస్టెంట్ లేబర్ కమీషనర్ కు వేర్వేరుగా వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిలో ఏజెన్సీ ద్వారా 40 మంది ఔట్సోర్సింగ్ కార్మికులు వివిధ విభాగాల్లో పని చేస్తున్నారని తెలిపారు. ఏజెన్సీ ద్వారా ఫిబ్రవరి 2022న 25మందిని విధుల్లోకి తీసుకున్నారని, వారికి 6 నెలల జీతం చెల్లించారే తప్ప ఈఎస్ఐ, పిఎఫ్ చెల్లించలేదని ఆరోపించారు. 2024 మే నెల మాత్రమే పిఎఫ్ రూ,, లు 1200 చెల్లించారని, ప్రస్తుతం ఐదు నెలలు వేతనం పెండింగ్లో ఉన్నాయని అన్నారు.ఏజెన్సీ ప్రారంభం అయినప్పటి నుండి రెండు సంవత్సరాలు గడిచిన ఏజెన్సీ కాంట్రాక్టర్ యూనిఫామ్, ఐడి కార్డులు కూడా ఇవ్వలేదని అన్నారు.ఈ ఏజెన్సీని 05-05-2022 నుండి 10-03-2023 వరకు ఉపాధి కల్పనాధికారి ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టారని తెలిపడం, బ్లాక్ లిస్టులో ఉన్న ఏజెన్సీని ఆస్పత్రి నందు ఎలా టెండర్కు అనుమతించారు తెలుపాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు మద్దతుగా సంకె రవి సిపిఎం జిల్లా కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఏజెన్సీ కాంట్రాక్టర్. నిరుద్యోగ అవకాశాన్ని ఉపయోగించుకొని కొంతమంది నుండి డబ్బులు వసూలు చేస్తూ ఉద్యోగాలు ఇస్తున్నారు.ఇలా నిరుద్యోగులను మోసం చేస్తున్నారు. ప్రతి నెల వేతనాలు చెల్లించడం లేదు. పీఫ్ ఈఎస్ఐ లో కోత విదిస్తూ లక్షలది రూపాయలు కాంట్రాక్టర్ కార్మికులకు ఇవ్వకుండా దోచుకుంటున్నాడు.కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఏజెన్సీ కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి.ఈ విషయంపై ఆసుపత్రి సూపరెంటెంట్, ఏజెన్సీ సూపర్వైజర్, మంచిర్యాల డిసీహెచ్ లకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోలేదని అన్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్లో ఉన్న ఐదు నెలల వేతనాన్ని చెల్లించాలని, అలాగే సక్రమంగా పిఎఫ్, ఈఎస్ఐ ప్రతినెల చెల్లించాలని, జీవో నెంబర్ 60 ను అమలు చేయని ఎస్ఎస్వి క్రియేషన్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు.అలాగే యూనిఫామ్, ఐడి కార్డులు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంకు మద్దతుగా పైరాల రాములు రజక సంఘం జిల్లా కార్యదర్శి, అస్పత్రి అవుట్ సోర్సింగ్ వర్కర్స్ రమేష్ శ్రీకాంత్ శేఖర్ అన్వర్ అవినాష్ దీప మల్లిశ్వరి లక్ష్మి సృజన తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రామకృష్ణాపూర్, జనవరి 20 (ప్రజాజ్యోతి):**



రామకృష్ణాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బీమా గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ఒకే పాఠశాల ఒకే తరగతిలో కలసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకున్న అద్భుత సన్నివేశం చోటుచేసుకుంది. 1993- 94 టెన్త్ క్లాస్ బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు 31 ఏళ్ల తర్వాత కలుసుకొని ఒకరికొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను అప్పుడు గడిపిన మధుర స్మృతులను గుర్తు చేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. తామంతా ఇక్కడికి రావడం అప్పుడు చదువుకున్న స్నేహితులతో కలిసి అనుభవాలను అభిప్రాయాన్ని వెల్లడించడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన గురువులను వేదికపై ఆహ్వానించి జ్యోతి ప్రజ్వలన గావించి అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమ్మేళన కార్యక్రమంలో ఆల్ఫాన్సా స్కూల్ కు చెందిన చిన్నారుల క్లాసికల్ డాన్స్ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ నాతోటి పూర్వ విద్యార్థులను సమ్మేళనం కలుసుకున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గురువులు మనోహర, రోజ్ మేరీ, కనకపూర్ణ, చంద్ర సుశీల, నారాయణ, నాయుడు, నరసింహారాజు, చంద్రమౌళి, వీర శంకర్, వామన మూర్తి, జగన్, సుభాని, సుగుణ, యోగేశ్వరరావు, పూర్వ విద్యార్థులు సమ్మేళనానికి హాజరయ్యారు.




## ఆరోగ్యశ్రీ సేవలు వెంటనే పునరుద్ధరించాలి

### ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్




**బెల్లంపల్లి, జనవరి 20(ప్రజాజ్యోతి)**

మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లి నియోజకవర్గంలో ఎంసీపీఐయు పార్టీ ఆఫీసులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయని పది రోజులుగా రాష్ట్రంలోని నెట్వర్క్ ఆసుపత్రిలన్నీ డయాలసిస్ లాంటి అత్యవసర సేవలు మినహా మిగిలిన అన్ని రకాల సేవలను నిలిపివేశాయని ప్రైవేట్ ఆస్పత్రులలో ఆరోగ్యశ్రీ కౌంటర్లను యాజమాన్యాలు మూసివేసాయని దీంతో రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోగ్యశ్రీ కార్డు పట్టుకొని ప్రైవేట్ ఆస్పత్రులకు వెళితే చికిత్స లభిస్తుందని భావించిన నిరుపేదల కంట్లో కారం కొట్టి నోట్లో బెల్లం పెట్టినట్టుగా ఈ రేవంత్ సర్కార్ వ్యవహరిస్తుంది 5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు పొందిన రోగులు ఇప్పుడు ఈ పథకం పరిధి పది లక్షలకు పెరిగిన ఉపయోగం లేకుండా పోతుందని, ఆరోగ్యశ్రీ పరిధిలో అన్ని వైద్య పరీక్షలు ఉచితంగా చేయడం కొన్ని పరీక్షలు మాత్రమే ఉచితంగా చేస్తూ ఆరోగ్యశ్రీ పరిధిలో రావని డబ్బులు చెల్లించి పరీక్షలు చేయించుకోవాలని ప్రైవేటు యాజమాన్యాలు చెబుతుండడంతో అనారోగ్య బారిన పడిన నిజమైన పేద ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకునే స్థితి లేక వెను తిరుగుతున్నారని ఆరోగ్యశ్రీ పరిధిలో అన్ని వైద్య పరీక్షలు కూడా ఉచితంగా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం పేద ప్రజలకు శాపంగా మారిందని ఆస్పత్రులకు పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య శ్రీ వారు నిలిచిపోయిన దుస్థితి నెలకొందని సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు మాత్రం తప్పనిసరి పరిస్థితుల్లో డబ్బులు చెల్లించి వైద్య చికిత్స పొందుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి బకాయిలను చెల్లించి ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్దించాలని వైద్యం అందించాలని పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో, ఆకాష్, చందు, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను శాస్త్రీయంగా గుర్తించండి

### - అధికారులకు సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు హితవు



**కౌటాల, జనవరి -20(ప్రజాజ్యోతి )**

కౌటాల: మండల కేంద్రంలో ఈరోజు ఇందిరమ్మ నమూనా గృహానికి నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రీయంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గుర్తించాలని అధికారులకు సూచించారు. ప్రజల్లో అనేక అపోహలు, అనుమానాలు ఉన్నాయని, వాటన్నిటిని గ్రామసభల ద్వారా నివృత్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నదని తెలియజేశారు. ఎక్కడా పక్షపాతం గాని తరతమ బేధాలు లేకుండా నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, ఎంపీఓ కోట ప్రసాద్, ఇన్చార్జి ఎమ్మార్వో మష్కూర్ అలీ హౌసింగ్ డీఈ వేణుగోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దాల దేవయ్య, పంచాయితీ సెక్రటరీ సాయికృష్ణ, భాజపా జిల్లా కోశాధికారి బండి రాజేందర్ గౌడ్, భాజపా మండల అధ్యక్షులు కుంచాల విజయ్, మాజీ ఎంపిటిసి దుర్గం మోతిరాం, కుంచాల సత్తయ్య, పెద్దపల్లి భీమన్న, తిరుపతి రావు, మేకల తిరుపతి, తిరుపతి గౌడ్, వడ్డే అశోక్, రవి, ఆదే చందు, శ్రీను, పెంటయ్య, పురుషోత్తం చారి, రామయ్య, శంకర్, పరేష్ తదితరులు పాల్గొన్నారు.